క్లుప్తంగా

బాల్కొండలో అష్టావధానం



బాల్కొండ : మండల కేంద్రంలో అమత ధార సేవా సంస్థ ఆధ్వర్యంలో పండితుడు హరాచరి సమక్షంలో నిర్వహిస్తున్న కోటి లలితా పారాయణంలో భాగంగా ఆదివారం అష్టవధానం నిర్వహించారు. ఆయాచిత నటేశ్వర శర్మ నిర్వహించిన అష్టావధానంలో పలువురు పండితులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ గప్తా, కంకణాల రాజేశ్వర్, ప్రవీణ్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు, కుల సంఘాల నిర్మాణానికి రూ. 74.80 లక్షలు మంజూరైనట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆదివారం తెలిపారు. నిధుల మంజూరు ఉత్తర్వులను ఆయా గ్రామాల వారికి ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అలాగే ఉమ్మడి మానాల గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఆర్మూర్ నియోజకవర్గంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో నూతన రోడ్లకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణానికి మొత్తం రూ.13 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు పనుల పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్లు అయ్యప్ప శ్రీనివాస్, ఆకుల రాము, నాయకులు పోల సుధాకర్, జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సహించం



నందిపేట్(ఆర్మూర్): కాంగ్రెస్ పార్టీపై, రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సరికావని మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ అర్వింద్‌కు మతిభ్రమించిందన్నారు. తప్పుడు మాటలు మాట్లడితే గ్రామాలలో తిరగనివ్వకుండా చేస్తామని హెచ్చరించారు. నాయకులు పెంట ఇంద్రుడు, నాగరాజ్, గంగారెడ్డి, లింగరెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేద్దాం



నందిపేట్(ఆర్మూర్): బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతకు పాటుపడాలని అయిలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ అన్నారు. సీహెచ్ కొండూర్‌లో ఆదివారం బూత్‌కమిటీ సమావేశం నిర్వహించగా, ఆయన మట్లాడారు. నాయకులు ఉల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచు ప్రభాకర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

బోధన్: పట్టణంలోని ఎన్డీఎస్ఎల్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 9వ రోజు కొనసాగాయి. కార్మిక నాయకులు నాగేశ్వర్‌రావు, అన్వర్ మియాలు దీక్షలో కూర్చున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాజా ఫయాజుద్దీన్ దీక్షలను ప్రారంభించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగిస్తామని కార్మికులు తెలిపారు.

సర్టిఫికెట్లు ఇచ్చేవారేరి?

- వేల్పూర్ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు ఖాళీ
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు



వేల్పూర్ తహసీల్దార్ కార్యాలయం

వేల్పూర్: వేల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు లేకపోవడంతో సర్టిఫికెట్లు అందడం లేదని మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ ముప్కాల్ మండలానికి ఇన్‌చార్జి తహసీల్దార్‌గా సుమారు మూడు నెలల కిందట బదిలీపై వెళ్లారు. అప్పట్నుంచి తహసీల్దార్ రాజేందర్ ఒక్కరే రిజిస్ట్రేషన్లు చేయడం, సర్టిఫికెట్లు జారీ చేయడం చేస్తున్నారు. ఆయనకు ఇటీవల డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. దాంతో వారం రోజుల కింద వేల్పూర్ నుంచి రిలీవ్ అయి వెళ్లారు. దీంతో మండలంలో సర్టిఫికెట్లు జారీ చేసే అధికారి లేకుండా పోయారు.

సంక్షేమ పథకాలు అందకుండా..

డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్ అధికారులు లేకపోవడంతో సర్టిఫికెట్లు లభించక విద్యార్థులు, వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. మైనారిటీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకోడానికి రాష్ట్రప్రభుత్వం ఈనెల 14 ఆఖరు తేదీగా ప్రకటించింది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోడానికి కచ్చితంగా ఆధాయ ధృవీకరణ పత్రము అవసరం. దీంతో పాటు గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేయడానికి కుల ధృవీకరణ పత్రము కచ్చితంగా అవసరం. ఈ పథకానికి ఆఖరు తేదీ ఈనెల 10గా ప్రకటించారు. గతంలో జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం జతచేసి కొంత మంది దరఖాస్తు చేసుకున్నారు. చాలా మంది కుల ధృవీకరణ సర్టిఫికెట్ తీసుకునే అవకాశం లేక, దానిని జతచేయకుండానే దరఖాస్తు చేసుకున్నారు. మైనారిటి కార్పొరేషన్ ద్వారా లక్షరూపాయల ఆర్థిక సహాయానికి సోమవారం దాకా సమయం ఉన్నప్పటికీ కొత్త తహసీల్దార్ ఆలోగా వస్తారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం ఉండగా అధికారులంతా వాటి ఏర్పాట్లలో బిజీగా ఉంటారు. దీంతో సోమవారం సర్టిఫికెట్లు అందుతాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి మండలా అధికారులను వెంటనే నియమించాలని ప్రజలు కోరుతున్నారు..

తొందరగా నియమించాలి..



తహసీల్దార్ ఆఫీసులో కీలక అధికారులైన తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లను బదిలీ చేయడం వల్ల సర్టిఫికెట్లు లభించక వివిధ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోతున్నారు. ఉన్నత అధికారులు దీనిని గుర్తించకపోవడం శోచనీయం. ప్రజల ఇబ్బందిని గుర్తించి వెంటనే తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లను ప్రభుత్వం నియమించాలి.

–దురాజి రవి, పచ్చలనడ్కుడ

రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి



రెంజల్‌లో మాట్లాడుతున్న రైతులు

రెంజల్(బోధన్): బందల్ల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలని గ్రామ రైతులు కోరారు. పార్టీలకు అతీతంగా 46 రోజులు రిలే నిరాహార దీక్షలు చేయడం వల్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. దీంతోపాటు మాసపురం, గంగమ్మతల్లి, శివాలయం రోడ్లకు మండల బీఆర్‌ఎస్ నాయకులు నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరారెడ్డి నివాసంలో స్థానిక రైతులు సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించారు. 15 రోజుల్లో పనులు ప్రారంభించకుంటే తిరగి రిలే దీక్షలను పునఃప్రారంభిస్తామన్నారు. సమావేశంలో రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



కోనాపూర్‌లో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్, అమీర్‌నగర్‌లో రూ. 23 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. కోనాపూర్‌లోని పెద్దవాగుపై రూ. 3.97 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే చెక్ డ్యామ్ నిర్మాణానికి, రాళ్లవాగుపై రూ. 4.10 కోట్లతో చేపట్టే చెక్ డ్యామ్ నిర్మాణానికి, రూ. 23.10 లక్షలతో చేపట్టే రాళ్లవాగు అలుగు ప్రత్యేక మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 2.50 కోట్లతో చేపట్టే కోనాపూర్, ఆత్మకూర్ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 1.10 కోట్లతో చేపట్టే కోనాపూర్, కొత్త చెరువు తాండ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 3.16 కోట్లతో చేపట్టే నర్సాపూర్, భూషణ్‌రావు పేట వయా ఇనాయత్‌నగర్ బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ. 6.20 కోట్లతో చేపట్టే నర్సాపూర్ భూషణ్‌రావు పేట డబుల్ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 4.50 కోట్లతో చేపట్టే బిల్యానాయక్ తాండ కమ్మర్‌పల్లి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు వారికి అందజేశారు. నాయకులు చిన్నారెడ్డి ఉన్నారు.

16న బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సమావేశం

బోధన్: బీఆర్‌ఎస్ నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశం ఈ నెల 16న ఉదయం ఎడపల్లి శివారులోని సరయూ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ నియోజకవర్గ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ హాజరుకానున్నారన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్, ఫ్లవర్ హాస్పిటల్, బోధన్ లయన్స్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలుకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. డాక్టర్లు సతీష్ కుమార్, శ్రియ, నికిత, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌లో బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త సైనికుడివలే పని చేయాలన్నారు. అంతకుముందు మాక్లూర్ నుంచి మాదాపూర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు పాలేపు రాజు, సంతోష్, సురేష్‌నాయక్, రాజశేఖర్‌రెడ్డి, విపుల్‌రావు, రోహిత్‌రెడ్డి, వినోద్, గంగారెడ్డి పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ కుటుంబానికి సన్మానం

వర్ని: నాదేశం నా మట్టి కార్యక్రమంలో భాగంగా చందూరులో ఆదివారం ఆర్మీ జవాన్ కుటుంబాన్ని బీజేపీ నాయకులు సన్మానించారు. నాయకులు గంగాధర్ గౌడ్, సుధాకర్ గౌడ్, శంకర్‌రెడ్డి, మహేష్, శ్రీకాంత్, గణేష్ పాల్గొన్నారు.

కేసీఆర్, వీపీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం..

బాల్కొండ: మండల కేంద్రంతోపాటు కిసాన్‌నగర్‌లో ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మండలంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంతో వారు హర్షం వ్యక్తం చేస్తూ, క్షీరాభిషేకం నిర్వహించారు. నేతలు ప్రవీణ్ రెడ్డి, లింగాగౌడ్, వెంకటేష్, విద్యాసాగర్ ఉన్నారు.

మాక్లూర్: రెండో విడత గొర్రెల పంపిణీపై హర్షం వ్యక్తం చేస్తూ గొర్రె, మేకల పెంపకందారుల సహకార సంఘం సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు బూరోల్ల అశోక్, బడుగు సత్యం, సర్పంచ్ బి అశోక్‌రావు, మండల పశువైద్యాధికారులు కిరన్‌దేశ్‌పాండే, ఉమా సహేర్, కో ఆప్షన్ సభ్యుడు కోకా హైమద్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక

బోధన్: సాలూర మండలంలోని మందర్న, హున్సా, ఖాజాపూర్ ,సాలంపాడ్, కొప్పర్తిక్యాంప్, జాడిజమాల్‌పూర్, తగ్గెలి గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు తుబంధు మండల మాజీ కో-ఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్ తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ షకీల్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన

బోధన్: మున్సిపల్ శాఖ అధ్వర్యంలో పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఈఈ శివానందం, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఉన్నారు.

ఆలయానికి వెండి విగ్రహం అందజేత

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో స్వామి వారి ఒక కిలో 11తులాల వెండి ప్రతిమను ఆదివారం విశ్రాంత ఏఎస్ఐ ఖోడే స్వామి సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎస్సైగా ఎంపికైన సుప్రియారెడ్డికి సన్మానం

బాల్కొండ : మండలంలోని వన్నెల్(బి)గ్రామానికి చెందిన మిట్టపల్లి సుప్రియారెడ్డి సివిల్ ఎస్సైగా ఎంపికైంది. దీంతో బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఎస్సై గోపి ఆమెను, తండ్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శంకర్, రాజేశ్వర్‌రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దివ్యాంగులందరికీ అందాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): గ్రామాల్లోని కమిటీలను బలోపేతం చేసి దివ్యాంగులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలంగాణ ఐక్య వైదిక జిల్లా అధ్యక్షుడు బద్ద సాయిలు అన్నారు. డొంకేశ్వర్‌లో ఆదివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మట్లాడారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు.

మాక్లూర్‌లో బీఆర్‌ఎస్ బూత్‌కమిటీలు

మాక్లూర్: బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గుంజ్లి గ్రామంలో బూత్‌కమిటీలను నియమించారు. నాయకులు శివరామకృష్ణ, అడేందర్, గుండారం శేఖర్, రంజిత్‌లు పాల్గొన్నారు. .

నూతన కార్యవర్గం ఎన్నిక..

కాంగ్రెస్ గ్రామ కమిటీలు..



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని తల్వేద, ఉమ్మెడ, మాయాపూర్, బాద్గుణ గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. తల్వేద గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కస్ప గంగయ్య, ఉమ్మెడ అధ్యక్షుడిగా కనకపురం నరేష్, మాయాపూర్ అధ్యక్షుడిగా దూడ రమేష్, బాద్గుణ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ముత్యంరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారికి మండల పార్టీ అధ్యక్షుడు నియామక పత్రాన్ని అందజేశారు. నాయకులు పెంట ఇంద్రుడు, యువజన నాయకులు పిరాజీ నాగరాజ్, మోర్తాడ్ ముత్యం, రాజేశ్వర్, వినీత్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ డివిజన్ కమిటీ..




బోధన్: మండలంలోని బెల్లాల్ గ్రామంలో ఆదివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) డివిజన్ నూతన కమిటీని జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహ్మద్‌ఖాన్ (సమీర్), ఉపాధ్యక్షులు ముజీబ్ అహ్మద్, నజీముద్దీన్, ప్రధానకార్యదర్శి గంగాధర్, సహాయ కార్యదర్శి శంకర్‌రావు, కోశాధికారి మల్లేష్, సలహాదారులు డాకయ్య, అబ్బయ్యలను ఎన్నుకున్నారు.

మాల మహానాడు కమిటీ..



ఎడపల్లి(బోధన్): బోధన్ డివిజన్ మాల మహానాడు నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. బోధన్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రావన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్, ఉపాధ్యక్షులుగా కారం స్వామి, వాగమరె సంజీవ్, సహాయ కార్యదర్శిగా దాసరి శ్యామ్, రాహుల్ ఎన్నికయ్యారు. వీరిని జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ప్రకటించారు.

మాల మహానాడు జిల్లా కార్యదర్శిగా నీరడిరవి



రెంజల్(బోధన్): మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెంజల్ గ్రామానికి చెందిన నీరడి రవి నియమితులయ్యారు. బోధన్‌లో ఆదివారం జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య సమక్షంలో రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'ఇంటింటికీ కాంగ్రెస్' ప్రచారం



కమ్మర్‌పల్లి: మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోడేండ్ల సంజీవ్‌యాదవ్ ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్ పథకాలను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. రాబోవు ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిని బాల్కొండ నియోజకవర్గంలో బలపరచాలని కోరారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, రమేష్ గౌడ్, శేఖర్, వెంకట్, గణేష్, గంగాధర్, లింబయ్య పాల్గొన్నారు.

కోరుట్లకు తరలిన పద్మశాలీలు

బోధన్/నవీపేట/ఆర్మూర్‌టౌన్/బాల్కొండ : జగిత్యాల్ జిల్లా కోరుట్లలో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల రాజకీయ యుద్ధభేరికి ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల నుంచి పద్మశాలీలు భారీగా తరలివెళ్లారు. ఆయా మండలాల నుంచి సంఘ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో పద్మశాలీలు సభకు వెళ్లారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి





జానకంపేటలో జెండాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు.. బాల్కొండలో బైక్ ర్యాలీ



ఆలూర్ మండల కేంద్రంలో..

ఎడపల్లి(బోధన్)/పెర్కిట్/బాల్కొండ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఇంద్రకరణ్, గోపి, సర్పంచ్ సాయిలు, సృజన్, హన్మాండ్లు పాల్గొన్నారు. అలాగే బాల్కొండ, ఆలూర్ మండల కేంద్రాల్లో బీజేపీ నాయకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు గంగాధర్, హరీష్, నవీన్, గణేష్, చిన్నయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మెండోరాలో నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న అనిల్, సునీల్

పెర్కిట్(ఆర్మూర్) : ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన 25 మంది యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ డెలిగేట్‌గా పోశెట్టి, ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్ యువకులను కాంగ్రెస్ కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జగ్గరి నరేష్, కార్యదర్శిగా తలారి విజయ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉమ్మెడ మహేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైండ్ల ప్రశాంత్, నీలగిరి శ్రీనివాస్, సిరికొండ మహేష్, సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కోడిచర్ల సర్పంచ్..

బాల్కొండ : మెండోరా మండలం కోడిచర్ల సర్పంచ్ వరిగడ్డి అనిత రవి ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు న్యాయం జరుగుతందన్నారు.

బీజేపీ నుంచి పలువురు..

గ్రామంలో బీజేపీనుంచి కాంగ్రెస్ పార్టీలోకి నడ్పి రెడ్డి, సురెందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, వడ్ల మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా తీజ్ పండుగ





మాక్లూర్: మండలంలోని గుత్పతండా, దుర్గానగర్ కిందితండాల్లో ఆదివారం గిరిజన ప్రజలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా యువతులు గోధుమ మొలకలను బుట్టలో ఉంచి, వాటితో ఊరేగింపుగా జగదాంబ ఆలయానికి వెళ్లారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాంప్రధాయ నృత్యాలు చేశారు. అనంతరం గోధుమ మొలకలను సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. బీజేపీ నాయకుడు పైడి రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణనగర్‌తండాలో నిర్వహించిన తీజ్‌పండుగలో బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు పొద్దుటూరి వినయ్‌రెడ్డి పాల్గొన్నారు. గిరిజనులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి, జగదాంబ ఆలయంలో పూజలు చేశారు. నాయకులు శంకర్, వినోద్, పుప్పాల చిన్న, ఎస్‌కే అరీఫ్, రమేష్, శ్రీకాంత్, రవిగౌడ్, సాగర్‌లు పాల్గొన్నారు.

విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ద్వాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తాటికొండ శంకర్ సేట్, తాటికొండ రాకేష్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

గృహలక్ష్మి ధరఖాస్తుల పరిశీలన

బాల్కొండ/రుద్రూర్: గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి అధికారులు పరిశీలన చేస్తున్నారు. ఆదివారం మెండోరా మండలం పోచంపాడ్‌లోని అమ్రాయి కాలనీలో ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలన చేశారు. సర్పంచ్ మిస్బా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే రుద్రూర్ మండలంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆదివారం ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. వివరాలు తహసీల్ కార్యాలయంలో అందజేస్తామన్నారు.

మేదరులను ఆదుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): మేదరులను ప్రభుత్వం ఆదుకోవాలని మేదరుల సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శనం దేవేందర్ పేర్కొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం సంఘ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మార్యాదపూర్వకంగా కలిశారు. భీంగల్ మండలంలోని బాచన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రణయ్ ఇటీవలే ఎస్సైగా ఎంపిక అవడంతో సన్మానించారు. నాయకులు గంగాధర్, బాలయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ విజయానికి పాటుపడాలి



వర్ని: కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబా పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు. నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, గంగా ప్రసాద్, రాంబాబు, దయానంద్, నారా గౌడ్, పీరియా నాయక్, రామకృష్ణ, వాసు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గదర్-2 (హిందీ) -11.20 6.15 ఓఎంజీ-2 (హిందీ) -2.55 9.50
స్క్రీన్-2 –	భోళా శంకర్ (తెలుగు) -9.10 12.30 3.50 7.10 10.30
స్క్రీన్-3 –	జైలర్ (తెలుగు) -11.15 2.40 6.05 9.30
స్క్రీన్-4 –	భోళా శంకర్ (తెలుగు) -12.00 బ్రో (తెలుగు) -3.20 ఉస్తాద్ (తెలుగు) -6.15 గదర్-2 (హిందీ) -9.30